# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 ARPIL No. 05


## THE HOLY BIBLE

**Please memorize this portion**

మార్కు సువార్త 16 : 9-16

09. ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి, తాను ఏడు దయ్యములను వెళ్లగొట్టిన మగ్దలేనే మరియకు మొదట కనబడెను.

10. ఆయనతో ఉండినవారు దు:ఖపడి యేడ్చు-చుండగా ఆమె వెళ్లి ఆ సంగతి వారికి తెలియ-జేసెను గాని.

11. ఆయన బ్రదికియున్నాడనియు ఆమెకు కనబడె-ననియు వారు విని నమ్మకపోయిరి.

12. ఆ తరువాత వారిలో ఇద్దరు ఒక పల్లెటూరికి నడిచి పోవుచుండగా, ఆయన మారురూప-ముగలవాడై వారికి ప్రత్యక్షమాయెను.

13. వారు వెళ్లి తక్కినవారికి ఆ సంగతి తెలియజేసిరి గాని, వారు వీరి మాటనైనను నమ్మకపోయిరి.

14. పిమ్మట పదునొకండుమంది శిష్యులు భోజన-మునకు కూర్చున్నప్పుడు ఆయన వారికి ప్రత్యక్షమై, తాను లేచిన తరువాత తన్ను చూచినవారి మాట నమ్మనందున వారి అప-నమ్మిక నిమిత్తమును హృదయకాఠిన్యము నిమిత్తము వారిని గద్దించెను.

15. మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

16. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును.

# పునరుత్థానము వెనుక నిరీక్షణ!


గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు
రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి


THE HOPE BEHIND RESURRECTION!



ఈస్టర్ అనునది నూతనపరచబడిన నిరీక్షణ-క్రీస్తు పునరుత్థానము ద్వారా నిరాశ సంతోషముగా రూపాంతరము చెందిన సమయము. అయినప్పటికి, తీరికలేని మన జీవితములలో మరియు అవిశ్రాంత పోరాటములలో, నిరీక్షణ కొన్నిసార్లు దూరంగా అనిపించవచ్చు. మన విశ్వాసము కదిలిపోయే, మన దర్శన-మును సందేహము కప్పివేయు, పనిలో దేవుని యొక్క హస్తమును గ్రహించుటకు మనము పోరాడుట అను మొదలగు క్షణములు మన జీవితములో ఎదురు-కావచ్చును. మీరు ఎప్పుడైనా అనిశ్చితితో మునిగిపోయినట్లు భావించినట్లయితే, ధైర్యము తెచ్చుకొనుము- మీరు ఒంటరివారుకారు.

లూకా సువార్త 24 : 13-35 వచనములలో ఎమ్మాయి మార్గమున ఇద్దరి శిష్యుల కథ శక్తివంతముగా ఈ సత్యమును ఉదహరిస్తుంది. మన సందేహ క్షణములలో కూడ, యేసు మన ప్రక్కన నడుస్తాడని, మన విశ్వాసమును ప్రజ్వలింపజేసి మరియు మన నిరీక్షణను తిరిగి నూతన పరచుటకు సిద్ధముగా ఉన్నాడని అది మనకు జ్ఞాపకము చేస్తుంది.

## అపనమ్మకము యొక్క భారము!

దుమ్ముతో నిండిన రోడ్డుమీద ఇద్దరు శిష్యులు నడుస్తున్న దృశ్యం, నిరాశచేత వారి అడుగులు బాధతో భారముగా ఉన్నాయి మరియు వారి హృదయాలు కూడ భారముగా ఉన్నాయి.


తరువాయి భాగము 3వ పేజిలో





## ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

**ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణము వరకు ఆయన మనలను నడిపించును. కీర్తనలు 48 : 14.**

క్రీస్తునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము! యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును. 2 దిన వృత్తాంతములు 7:3.

దేవుని నమ్మకత్వముచేత, 1969వ సంవత్సరమున ప్రారంభించిన సంవత్సరమునుండి ఈ 55 సంవత్సరములు మేము అద్భుతముగా నడిపించబడ్డాము. మా మేనేజింగ్ ఎడిటర్ మరియు మా కుమారుడైన పాస్టర్ అలెక్స్ సంసోను మా ప్రక్కన నిలిచి, చేతులు కలిపి ప్రయాసపడి, తన పరుగును తుదముట్టించి ప్రభువు సన్నిధిలో 13.02.2025న ప్రవేశించారు. అతని జీవితమును బట్టి మరియు సేవలో అతడు గడచిన 30 సంవత్సరములు చేసిన దానిని బట్టి మేము దేవుని స్తుతించుచున్నాము. మనము అతనిని మరల కలుస్తాము. మేము మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.



*Sister Angeline Selvakumari*

మా సంతోషపురమ్ పాఠశాల మైదానములో ఆగష్టు 8,9 మరియు 10వ తేదిలలో ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల 56వ వార్షికోత్సవము నిర్వహించబడును. ఈ సభలకు ప్రత్యేకమైన వర్తమానికులు హాజరై దేవుని వాక్యమును అందించుదురు, ప్రార్థన మరియు సహవాసములో పాలుపంపులు పంచుకోవాలని మేము మిమ్ములను ఆహ్వానించుచున్నాము. మా ప్రియమైన కుమార్తె, గౌరవనీయురాలైన ముఖ్యసంపాదకురాలు సిస్టర్ ఏంజెలిన్ సెల్వకుమారిని నూతన ప్రధాన అధికారిగా మరియు మా కార్యాలయముల యొక్క కార్యకర్తగా ఇతర సమర్పణ కలిగిన సభ్యులతో నియమించాము అని ప్రకటించుటకు మేము సంతోషించుచున్నాము. మా టీమ్‌ను మరియు పరిచర్య భాగస్వాములను మేము కోరుకొనునది ఏమనగా మీ ప్రార్థనలలో ఆమెను జ్ఞాపకము చేసుకొనుము మరియు మేము ఈ సేవను నూతన స్థితులలోనికి తీసుకొని వెళుచుండగా వారి యొక్క పూర్తి సహకారమును విస్తరింపజేయాలని కోరుకొనుచున్నాము.

## 1. అంతర్జాతీయ జాషువా వారియర్లు !

గడచిన 3 సంవత్సరములు, మా అంతర్జాతీయ జాషువా వారియర్లు క్రింది పరిచర్యలలో చాలా చురుకుగా పాలుపంపులు పొందుకొన్నారు.

### (i) యౌవన మరియు కిడ్‌కేర్ యొక్క గ్లోబల్ విజన్ :

మీ దేశ కాలమాన ప్రకారము ప్రతిరోజు రాత్రి 10 గంటలకు ప్రార్థించుటకు ఈ సమయమును ప్రతిష్ఠించడముజరిగినది. మీరు ప్రార్థించాలని మేము మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

ప్రభువా, ప్రపంచమంతట ఉన్న యౌవన స్త్రీలు, పురుషులు మరియు
పిల్లలను జ్ఞాపకము చేసుకొనుము.

ఈ సంవత్సరాల కాలములో మా సంఘములయందు ఉన్న యౌవనుల జీవితములలో దేవుడు శక్తివంతముగా తన పనిని చేయుచున్నాడు. మీరు ఈ ప్రార్థన టీమ్‌నందు ప్రవేశించగలరు. ఇట్లు మీరు ఈ ప్రార్థనను ప్రతిరోజు రాత్రి 10 గంటలకు చేయగలరు. మీరు ఉన్న స్థలమునుండే ప్రతిరోజు ఈ విధముగా మీరు దేవుని ఆరాధించగలరు. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక.

### (ii) 24- గంటల గొలుసు ప్రార్థన:

భూమియందంతట ఉజ్జీవము రావడము కొరకు మరియు ప్రజల అక్కఱకొరకు భారముతో, మేము ప్రతిరోజు, వారమంతా నిరంతర గొలుసు ప్రార్థనను కలిగియున్నాము. మీకు అనుకూలమైన సమయములో ఒక గంట ప్రార్థించుటకొరకు మీరు సైన్అప్ చేసి పాలుపంపులు పొందుకోవాలని మేము మిమ్ములను ఆహ్వానించుచున్నాము. దయచేసి పేరును, మొబైల్ నంబర్ను, మరియు మీ అనుకూల సమయమును మా కార్యాలయమునకు తెలియజేయుము.

### (iii) సెమినార్లు, క్యాంపులు మరియు వర్క్షాప్స్:

అంతర్జాతీయముగా యౌవనులు మరియు పిల్లల కొరకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించబడ్డాయి, డినామినేషన్ బేధములు లేకుండ ప్రభువైన యేసుక్రీస్తునకు సాక్ష్యులుగా ఉండుటకు ప్రపంచమంతట ఉన్న యౌవన స్త్రీ మరియు పురుషులను లేపుటకు ఈ కార్యక్రమములను నిర్వహించాము.

ఈ గ్లోబల్ ప్రార్థన పరిచర్యలో పాలిభాగస్థుడైయుండుటకు మీరు ఆసక్తి కలిగియున్నట్లయితే, మీరు ఉచితముగా ప్రవేశించవచ్చును, మరియు మేము మీకు వార్తలు మరియు సాక్ష్యములతో తెలియజేస్తు ఉంటాము. ఈ పరిచర్య పట్ల బాధ్యతను సిస్టర్ అంద్రెయ క్రిస్టమస్ హెన్రీ తీసుకున్నారు.



*Sister Andrea Christmas Henry*

### 2. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల

పాల్స్ మెట్రిక్యులేషన్ సామర్థ్యము కలిగిన నాయకులు మరియు ఉపాధ్యాయులను మేము వెదకుచున్నాము. రెవరెండ్. కె. ఆర్. రాజశేఖరన్ కో- ఆర్డినేటర్గా ఉంటారు.

### 3. నెహెమ్యా బైబిల్ కళాశాలలు!

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు శక్తివంతముగా నిరంతరము క్రింది విషయాలలో పనిచేయుచున్నాయి:



*Rev. Dr. John Rajarathnam*

I. తమిళ్ తరగతులు- వేలచేరి, చేపాక్ మరియు సంతోషపురమ్ (సాయంకాల తరగతులు, వారానికి మూడు రోజులు- సోమవారము, మంగళవారము, గురువారము)

II. హిందీ తరగతులు- వేలచేరి (రెసిడెన్షియల్)

రెవరెండ్. డాక్టర్ జాన్ రాజరత్నమ్ గారిని మీ ప్రార్థనలలో దయచేసి ఎత్తిపట్టుకొనుము ఏలయనగా ఆయన సీనియర్ ప్రిన్సిపాల్గా వీటిని ముందుకు నడిపించుచున్నాడు.

### 4. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికలు

ఉపసంపాదకులు, అనువాదకులు, సహాయకులు, కార్యాలయ సిబ్బంది, డిటిపి సిబ్బంది మరియు ముద్రించువారు అను మొదలగు వారియొక్క నిరంతర ప్రయాస ద్వారా 16 భాషలలో ప్రతిధ్వనించు-పిలుపు మాసపత్రిక ముద్రించబడుచున్నది. మీ ప్రార్థనలలో ఈ 75 మంది వ్యక్తులను జ్ఞాపకము ఉంచుకొనుము. మేము పైవారందరిని బట్టి దేవుని స్తుతించుచున్నాము.

### 5. సంఘ పరిచర్యలు

మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో 100 మంది కంటే ఎక్కువ పరిచారకులు నమ్మకముగా సేవచేయుచున్నారు- కాపరులుగా, సండేస్కూలు టీచర్లుగా, ప్రేయర్ గ్రూపు నాయకులుగా, యూత్ నాయకులుగా, మరియు గృహ కూడికల గ్రూపు కో- ఆర్డినేటర్లుగా. ఈ పరిచర్యలకొరకు మీ సహకారము మరియు మీ నిరంతర ప్రార్థనలను మేము ఆసక్తితో వెదకుచున్నాము.

మేము విశ్వాసమందు నిలిచియున్నాము, తన ప్రజలద్వారా ప్రతి అక్కఱను తీర్చుటకు మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వసించుచున్నాము. మేము మానవ శక్తిమీద ఆధారపడటము లేదు అయితే దేవుడు అనుగ్రహించు వాటిమీద ఆధారపడ్డాము. ఈ పరిచర్య కొరకు మీరు మాతోకలసి పాలుపంపులు పంచుకోవాలని మరియు ప్రభువు మిమ్మును ప్రేరేపించిన ప్రకారముగా మీరు ముందుకు సాగాలని మేము మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

ఆయన మరల వచ్చినప్పుడు ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున జీతమును ఇచ్చును.

కృప మీకు తోడైయుండునుగాక.

ఆయన సేవలో,

ప్రతిధ్వనించు పిలుపు కుటుంబము.

E.mail : sam@echoofhiscall.org

## YouTube Daily Devotion!

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

ఇశ్రాయేలీయులను విమోచించుటకు ఎదురుచూచుచున్న మెస్సీయ ఈయనే అని విశ్వసించుచు, వారు వారి నిరీక్షణంతటిని ఆయన మీద ఉంచారు. అయితే ఇప్పుడు, వారి మనస్సులో సిలువవేయబడిన సంఘటన ఇంక నూతనముగా ఉన్నాయి కావున వారి కలలు నాశనమయ్యాయి. ఆయన పునరుత్థానమును గురించిన పుకార్లు వ్యాపింపజేయుటకు ప్రారంభమైనప్పటికి, వారి బాధ మరియు అనుమానము వారి గ్రహింపును కప్పివేసినది.

వారు ప్రయాణము చేయుచుండగా, వారిని ఒక పరదేశి కలిశాడు- ఆయనే యేసు- వారు ఆయనను గుర్తించకపోయినప్పటికి, ఆయన వారి సంభాషణను గురించి అడిగినప్పుడు, వారు వారి బాధను మరియు తికమకను ఆయనకు తెలియజేశారు. యేసు ఓపికతో విన్నాడు, తరువాత మృధువుగా వారిని గద్దించాడు.

... అందుకాయన అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలన్నిటిని నమ్మని మందమతులారా! (లూకా 24:25).

ఆయన మాటలు కఠినమైనవికావు అయితే లేఖనములలోని వాగ్దానములను జ్ఞాపకము చేసుకొనుటకు మృధువైన పిలుపు - ప్రతి ప్రవచనము, ప్రతి దైవ నిశ్చయత, ఎల్లప్పుడు ఆయననే సూచించుచున్నది.

శిష్యుల స్థానములో మనకుగా మనము ఎన్నిసార్లు కనుగొంటాము? మనకు దేవుని వాగ్దానములు తెలుసు, అయినప్పటికి వ్యతిరేక పరిస్థితులు ఎదురైనప్పుడు, మన దృష్టి ఆయన సత్యముమీదికి వెళ్లుటకు బదులుగా సమస్యలమీదికి వెళుతుంది. మన ఉద్వేగ పరిస్థితులు మన విశ్వాసము మీద ప్రభావముచూపి, మనలను నిరూత్సాహపరస్తాయి. అయితే మార్పులేని నిజస్థితి నిలిచియుంటుంది. మనము ఆయనను గుర్తించుటకు విఫలమైనప్పుడు కూడ, యేసు మనతో నడచుచున్నాడు, మన జీవితములలో తనను తాను బయలుపరచుటకు ఓపికతో ఎదురుచూచుచున్నాడు.

## యేసు, గొప్ప ఆదరణకర్త!

ఎమ్మాయి మార్గమును గురించిన వివరణ అంతగా కదిలించేలా చేయునది ఏమిటనగా, ఆయన తన శిష్యులను సమీపించుటకు ఎంచుకొన్న మార్గము. ఆయన వెంటనే తన గుర్తింపును వైభవము లేదా దృశ్యముతో బయలుపరచడు. బదులుగా, ఆయన వారి ప్రక్కన నడుస్తాడు, వారి బాధలను గురించి వింటాడు, మరియు మృధువుగా వారు గ్రహించునట్లుగా నడిపిస్తాడు. అలా చేయడములో, ఆయన మన ఇబ్బందుల పట్ల తన యొక్క లోతైన శ్రద్ధను ప్రదర్శిస్తాడు. యేసు మన యొక్క బాధ మరియు విరిగినలిగిన మనస్సుతో ఉన్న సంఘటనలో జోక్యము చేసుకుంటాడు. ఆయన తక్షణ విశ్వాసమును డిమాండ్ చేయడు లేక మన బాధ రాత్రికి రాత్రే అదృశ్యమగునట్లు కోరుకొనడు. బదులుగా తన ప్రేమతో కూడిన సన్నిధిని మరియు తన సత్యము యొక్క స్వస్థత శక్తిని మనకు అనుగ్రహిస్తాడు.

కోల్పోయానని మీరు భావించిన సమయములను గురించి ఆలోచించుము - ఒక వేళ బాధకరముగా విడిపోవడము, ఉద్యోగము కోల్పోవడము, లేక అధిగమించలేనివిగా కనిపిస్తున్న ఓటములు. ఆ క్షణములలో, దేవుడు నిశబ్ధముగా ఉన్నట్లయితే మీరు ఆశ్చర్యపోయి ఉండవచ్చును.

అయితే, వాస్తవము ఏమనగా ఆయన ఎల్లప్పుడు మనకు తోడుగా ఉన్నాడు-మీ ప్రక్కనే నడుస్తు, తన మాటద్వారా మాట్లాడుతు, మరియు ఆయనను గుర్తించుటకు ఓపికతో ఎదురుచూచుచున్నాడు. ఆయన సన్నిధికి మన భారములను తీసుకొని రావాలని యేసు మనలను ఆహ్వానిస్తున్నాడు, మన బాధలు నిరీక్షణలోనికి రూపాంతరము చెందుటకు ఆయనను అనుమతించాలని ఎదురుచూచుచున్నాడు. యోహాను సువార్త 11:25 ప్రకటించునదేమనగా, పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును. ఈ వాగ్దానము సుదూర భవిష్యత్తునకు సంబంధించినది మాత్రమే కాదు అయితే ప్రతిదినము మనము ఎదుర్కొను సవాళ్లకు సంబంధించినది కూడ.

## దేవుని మాటయొక్క శక్తి!

శిష్యులు వారి ప్రయాణమును కొనసాగించుచుండగా, యేసు వారి ముందు లేఖనములను బయలుపరచుటకు ప్రారంభించెను. మోషే నుండి కీర్తనలవరకు ప్రతి ప్రవచనము కూడ ఏ విధముగా తన బాధ మరియు తుది మహిమను సూచించుచున్నదో ఆయన బయలుపరచాడు. ఆ సంభాషణయొక్క లోతును మీరు ఊహించండి. ప్రతిమాట, ప్రతి ప్రవచనము, ప్రతి ఛాయ అకస్మాత్తుగా జీవమునకు తీసుకొనివచ్చినది. ఆశ్చర్యపోనవసరము లేదు శిష్యులు తరువాత ఇలా అన్నారు. వారు ఆయన త్రోవలో మనతో మాటాలాడుచు లేఖనములను మనకు బోధపరచుచున్నప్పుడు మన హృదయము మనలో మండుచుండలేదా అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి (లూకా 24:32).

## జీవముగల మాట మరియు పునరుత్థానము యొక్క వాగ్దానము!

బైబిల్ గతానికి సంబంధించినది కాదు, ఇది సజీవమైనది, చురుకైన మార్గదర్శకత్వము (హెబ్రీ... ..4 : 12) నేడు కూడ మన హృదయములతో మాట్లాడుచుంది. మనము లేఖనముయందు సమృద్ధి జ్ఞానమును పొందుచున్నట్లయితే, మన సమాధానమును భయపెట్టే భయమును మరియు సందేహములను దేవుని యొక్క సత్యము మనలను ఆహ్వానిస్తుంది. శిష్యులకు యేసు సన్నిధియొక్క శారీరక ఆధారము అవసరము లేదు -ఆయన మాటను గ్రహించుట ద్వారా వచ్చు ప్రకాశము వారికి అవసరమైయున్నది. ఆ ప్రకాశము వారి నిరాశలోనికి చొచ్చుకొనిపోవుట ద్వారా, వారి హృదయములు నూతనపరచబడిన నిరీక్షణతో మండిపోయాయి.

రోమా 6:4ను గురించి ఆలోచించుము, అది తెలియజేయునదేమనగా, కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. ఈ నూతన జీవము పునరుత్థానము యొక్క నిరీక్షణమీద ఆధారపడి నిర్మించబడినది - ఈ నిరీక్షణ మనలను లోపలినుండి రూపాంతరము చెందునట్లు చేయును, చీకటి క్షణములలో కూడ మన ఆత్మలను నూతనపరచును.

## పునరుత్థానపు వాగ్దానము!

పునరుత్థానము కేవలము ఈస్టర్ ఉదయానికి సంబంధించిన చారిత్రాత్మకమైన సంఘటనకు మాత్రమే సంబంధించినది కాదు, ఇది మన విశ్వాసము యొక్క మూలరాయియై యున్నది మరియు పాపము మరియు మరణముపై అంతిమముగా తెలియజేసే దేవుని శక్తి. 1వ కొరింథీ...15:20-22వచనములలో, పౌలు ఈ విధముగా ప్రకటించాడు, ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ఈ లోతైన సత్యము తెలియజేయునది ఏమనగా మరణము ముగింపు కాదు - మన శ్రమలు లేక ఓటములు శాశ్వతము కాదు అని నిశ్చయతను ఇస్తుంది.

మరణముపై యేసు విజయము మన పరిస్థితులకు ఆవల మనము కూడ పైకి లేవగలము అని నిశ్చయతను మనకు తెలియజేస్తుంది. జీవిత కష్టాలు మనలను అధిగమించినప్పుడు, పునరుత్థానము మన ఆలోచనలో మార్పును తీసుకొనివస్తుంది. మన ప్రస్తుత బాధ తాత్కాలికము, అయితే నిత్యజీవము యొక్క నిరీక్షణ కదలనిది. మన బాధను తీసివేసే పిలుపుకాది ఇది అయితే క్రీస్తు విజయము యొక్క లెన్స్ ద్వారా దానిని చూచుటకు ఒక ఆహ్వానము. ఆయనయందు, సహించుటకు కావలసిన బలమును మనము ఆయనయందు కనుగొందము, నిరీక్షణకు ప్రోత్సాహము, మనము ఏమైతే చూడగలమో దాని అవతల భవిష్యత్తును గురించిన వాగ్దానము.

తరువాయి భాగము 6వ పేజిలో

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఏప్రిల్ 19 2025 నుండి 2025 మే 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఏప్రిల్ 19. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క అన్ని కార్యాక్రమములలో దేవుని నడిపింపు.

ఏప్రిల్ 20. అర్హతకలిగిన మరియు సమర్పణకలిగిన నూతన అభ్యర్థులను భర్తీచేయుటకు మా సంస్థకు సామర్థ్యమును కలుగజేసి ఆశీర్వ-దించినందుకు.

ఏప్రిల్ 21. మా ఉపసంపాదకులందరి కుటుంబములు మరియు వారి జీవిత-ములనుబట్టి.

ఏప్రిల్ 22. మా సంఘములు, సండేస్కూలు, యౌవనుల పరిచర్య, మరియు వైద్యశాల ఔట్‌రీచ్ కార్యక్రమములు అను మొదలగువాటిమీద దేవుని యొక్క నిరంతర ఆశీర్వాదములనుబట్టి.

ఏప్రిల్ 23. మా సీనియర్ పాస్టర్, యస్ శ్యామ్ సెల్వ రాజ్, మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు.

ఏప్రిల్ 24. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు (బైబిల్‌కోర్) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులమీద దేవుని దయనుబట్టి.

ఏప్రిల్ 25. మా సంస్థ ఉద్యోగులను మరియు వారి కుటుంబములను, వారి క్షేమము మరియు కాపుదలను ఆశీర్వదించినందుకు.

ఏప్రిల్ 26. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ ద్వారా ఐదు నిమిష-ముల వర్తమానముల ద్వారా వెలువడుచున్న శక్తివంతమైన సాక్ష్య-ములను బట్టి.

ఏప్రిల్ 27. 2024-2025 ఆర్థికసంవత్సరమునకు గాను ఆయన నడుపుదల మరియు అనుగ్రహమునుబట్టి

ఏప్రిల్ 28. మా ముద్రణాయంత్రములో 16 భాషలలో ముద్రించబడి మరియు మిషన్ ఫీల్డులకు పంచబడుచున్న మా ప్రచురణలపై సమృద్ధియైన ఆయన ఆశీర్వాదములనుబట్టి.

ఏప్రిల్ 29. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త పరిచర్య భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని కనికర-మునుబట్టి.

ఏప్రిల్ 30. మా సంఘ కార్యక్రమములన్నిటిలో యౌవనులు చురుకుగా పాలు-పంపులు పొందునట్లు ప్రేరేపిస్తు మరియు బలపరచుచున్నందుకు.

మే 01. మా మిషన్ పనివారి యొక్క కదలని సమర్పణను బట్టి.

మే 02. విశ్రాంతిలేని మరియు యుద్ధ భయము మధ్యలో అన్ని దేశాలకు దైవిక కాపుదలనుబట్టి.

మే 03. మన క్రైస్తవ పరిచర్యల స్థితిస్థాపకత, రాజకీయ మరియు మత వ్యతిరేకతలు ఉన్నప్పటికి అభివృద్ధి చెందుచున్నందుకు.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

మే 04. మా రెసిడెన్షియల్ మరియు 2025-2026వ అకాడమిక్ సంవత్సర-మునకు గాను సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలోనికి అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశించునట్లు.

మే 05. 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలయందు నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు.

మే 06. సంఘములు ప్రపంచమంతట ఆత్మలను రక్షించునట్లు మరియు ఉజ్జీవమును అనుభవించుటకు.

మే 07. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దానియొక్క అనుదిన కార్యక్రమమును చక్కగా జరుగుటకొరకు.

మే 08. మా సంస్థయొక్క ఉద్యోగులందరి మధ్యలో ఐక్యత మరియు సమాధానము కొరకు

మే 09. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను దేవుడు ఆశీర్వదించినందుకు.

మే 10. మా పరిచర్యల ఆర్థిక అవసరతలను దేవుడు తీర్చునట్లు

మే 11. పరిచర్యలు మరియు మిషనరీలకు వ్యతిరేకముగా జరుగుచున్న హింస ముగించబడునట్లు

మే 12. మంచి ఆరోగ్యము మరియు మిషనరీలు మరియు ఉత్తరభారత-దేశములోని దేవుని సేవకులకు కావలసిన బలము, అదే విధముగా వారి కుటుంబములకొరకు

మే 13. ప్రపంచముపై ప్రభావము చూపించుచున్న వాతావరణ పరిస్థితు-లకు వ్యతిరేకముగా దైవిక కాపుదల కొరకు

మే 14. స్వార్థములేకుండ తమ పిల్లలను తల్లులు పెంచులాగున

మే 15. వైద్యశాలలో దీర్ఘకాలికముగా ప్రపంచమంతట ఉంటున్న రోగుల-కొరకు మరియు ప్రాణాంతక అనారోగ్యముల కొరకు

మే 16. భూమిమీద ఆయన రాజ్యము అభివృద్ధి చెందుటకు కావలసిన నూతన దర్శనములు మరియు మార్గదర్శకత్వము కొరకు

మే 17. సువార్త అందని ప్రదేశములలో సువార్తను ప్రకటించుటకు కావలసిన ధైర్యము మరియు అవకాశములకొరకు.

మే 18. అనేక సామర్థ్యములలో మా పరిచర్యలు విస్తరించి అభివృద్ధి పొందులాగున.

4వ పేజి తరువాయి భాగము...

## శ్రమల మధ్యలో నిరీక్షణ!

పునరుత్థాన వెలుగులో నివసించుచున్నామంటే దాని అర్థము సవాళ్లు లేకుండ జీవితము ఉంటుంది అని కాదు. అపొస్తలుడైన పౌలు రోమా 8:18నందు మనకు జ్ఞాపకము చేయునదేమనగా, మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను. మన శ్రమలు ఎంత బాధకరమైనప్పటికి, మనకు వాగ్దానము చేయబడిన నిత్య మహిమయెదుట అవి తాత్కాలికము.

వాస్తవమునకు, మన శ్రమలు నేల మట్టిగా సేవచేస్తాయి అందులోనే మన విశ్వాసము వేరుపారి పెరుగుతుంది. యాకోబు 1:2-4 మనలను ఈ విధముగా ప్రోత్సహిస్తుంది. నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. పునరుత్థాన నిరీక్షణ నిశ్చయతతో మనము శ్రమలను సహించినప్పుడు, మనలో మనకు తెలియని బలాన్ని మనం వెలికితీస్తాము.

## పునరుద్ధరింపబడిన నిరీక్షణయొక్క ఒక నిజ జీవిత కథ!

అధిక నష్టము మధ్యలో నూతన పరచబడిన నిరీక్షణను అనేక మంది వ్యక్తుల జీవితములతో నిండిన చరిత్రను మనము చూస్తాము. అటువంటి ఒక కథ ఏదనగా Horatio Spafford అను వ్యక్తిని గురించి, 1873వ సంవత్సరములో ఊహించనటువంటి బాధను సహించాడు, ఓడ పగిలిపోయిన ప్రమాదములో ఇతడు తన నలుగురు కుమార్తెలను పోగొట్టుకున్నాడు. అతని బాధయొక్క లోతు వివరించలేనిది. అయినప్పటికి, తన నిరాశలో కూడ, తాను క్రీస్తునందు కలిగియున్న నిరీక్షణను హత్తుకొనియున్నాడు.

బాధపడుచున్న తన భార్యతో, తిరిగి కలుసుకొనుటకు అతడు ప్రయాణము చేయుచున్నప్పుడు, తన కుమార్తెలు నీటిలో మునిగిన స్థలమును అతడు దాటాడు. అక్కడ, తన బాధలో, అతడు ప్రియమైన కీర్తనను తన కలముతో వ్రాశాడు-ఇట్ ఇజ్ వెల్ విత్ మై సోల్.

అధిక నష్టమునకు Spafford యొక్క స్పందన ఎమ్మాయి మార్గమున శిష్యుల యొక్క ప్రయాణమును ఒక అద్ధముగా చూపిస్తుంది. అతని హృదయము పగిలిపోయినప్పటికి, అతని విశ్వాసము పగిలిపోకుండ అలాగే నిలిచినది. బాధ తప్పించుకోవడానికి వీలుకాదని అతడు గ్రహించినప్పటికి, నిరాశ తుది పదముగా ఉండవలసిన అవసరము లేదు. రొట్టె విరుచుచున్నప్పుడు శిష్యులు యేసును గుర్తించినట్లు, అతడు సమాధానమును మరియు పునరుద్ధరణను తిరిగిలేచిన క్రీస్తు సన్నిధినుండి అనుభవించాడు. దీనిని అతడు చీకటి క్షణాలలో అనుభవించాడు.

## క్రీస్తు విజయము యొక్క వెలుగులో నివసించుట!

పునరుత్థానము అనేది మరణముమీద విజయము కంటే ఎక్కువ - ఇది మన జీవితాలను తిరిగి పొందేందుకు ఒక ఆహ్వానం. రోమా 8:37 ప్రకటించునదేమనగా.... అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. ఇది పునరుత్థాన నిరీక్షణ యొక్క రూపాంతరము చెందే శక్తి. ఇది జీవితము యొక్క సవాళ్లను ఎదుర్కొనుటకు మనలను బలపరుస్తుంది, మన శ్రమలచేత మనము నిర్వచించబడలేదు అయితే క్రీస్తు యొక్క ప్రేమ మరియు విజయముచేత.

ఈ వెలుగులో నివసించుట అనగా ప్రతి శ్రమ ఒక ఉద్దేశమును మరియు ప్రతి బాధ విడుదలను పొందగలదు. ధైర్యముగా నడుచుటకు, కృపను విస్తరింపజేయుటకు, మరియు యేసును మృతులలో నుండి లేపిన అదే శక్తి మనలో నివసిస్తుందనే సత్యాన్ని స్వీకరించుటకు అది మనలను పిలుస్తుంది. దీని అర్థం మన జీవితాలను ఆశతో జీవించే సాక్షాలుగా అనుమతించడము-ఎంత దుర్భలమైన సరే అనుమతించడము అని అర్థం - పునరుద్ధరించబడగలవు మరియు తిరిగి నూతనపరచబడగలవు.

## నూతనపరచబడిన నిరీక్షణకొరకై పిలుపు!

ఎమ్మాయి గ్రామము యొక్క కథ చారిత్రాత్మకమైన అకౌంట్ కంటే ఎక్కువ-ఇది మనలో ప్రతి ఒక్కరికి వ్యక్తిగత ఆహ్వానము. సందేహము మరియు నిరాశల క్షణములలో కూడ ఇది మనకు జ్ఞాపకము చేయునదేమనగా యేసు మన ప్రక్కన నిలుచును. ఆయన మృధువైన సన్నిధి మనకు తిరిగి కలుగజేయు నిశ్చయత ఏమనగా సిలువ ముగింపుకాదు, మరియు అదే విధముగా మన ప్రస్తుత శ్రమలు కూడ.

### నేను మిమ్ములను అడుగనిమ్ము:

నేడు మీరు మోయుచున్న భారములు ఏమిటి? మీరు ఎదుర్కొనుచున్న సవాళ్లయందు మీతో నడచుటకు యేసును మీరు ఆహ్వానించారా?

మీ విశ్వాసమును చక్కని రూపములోనికి తీర్చిదిద్దునట్లు మీ ఉద్వేగములను మీరు అనుమతించుచున్నారా? లేక దేవుని మాటయొక్క మార్పు చెందని సత్యముమీద మీరు స్థిరముగా నిలిచియున్నారా?

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS
Rush for Admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

ఈ ఈస్టర్‌నందు, సందేహమునుండి విశ్వాసమునకు, నిరాశనుండి నిరీక్షణకు వెళ్లుటకు మీరు ఎన్నుకొంటారా?

వెలుగును చూచుటకు మీరు కష్టపడుచున్నట్లయితే, ప్రార్థించుటకు ఇప్పుడు ఒక క్షణము సమయము తీసుకొనుము. ఆయన తన శిష్యులతో నడచినట్లు, మీ శ్రమలలోనికి యేసును ఆహ్వానించుము. మీ బైబిల్‌ను తెరచి యోహాను సువార్త 11:25-26 మరియు 1 కొరింథీ... 15:20-22 వంటి వాక్యాభాగములను ధ్యానించుము. ఆయనే పునరుత్థానము మరియు జీవము అనే ఈ మాటలు మీకు నిశ్చయతను కలుగజేయును. మీ బాధను ఎంతైనా ఉండవచ్చును, ఆయన సంతోషము నిత్యము ఉంటుంది, మరియు ఆయన ప్రేమ ముగింపులేనిది.

## పునరుత్థానముచేత రూపాంతరము చెందిన జీవితమును హత్తుకొనుట!

పునరుత్థాన నిరీక్షణతో జీవించుట అనేది భవిష్యత్తును గురించిన వాగ్దానము యందు విశ్వాసముంచుట కంటే ఎక్కువ - మీ అనుదిన జీవితమును మార్పుచెందునట్లు మరియు రూపుదిద్దునట్లు ఆ నిరీక్షణను అనుమతించుట గురించి. దాని అర్థమేమనగా మన ముందు ఉన్న మార్గము స్పష్టముగా లేకపోయినప్పటికి విశ్వాసముతో ముందుకు వెళ్లుట, బలమైన గాయములైనప్పటికి పాపక్షమాపణను ఎన్నుకొనడము మరియు అసాధ్యము అనిపించిన కూడ ప్రేమించడము. పౌలు రోమా 12:2 నందు మనకు జ్ఞాపకము చేయునదేమనగా, మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక,... మీ మనస్సుమారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి. మృతులలోనుండి యేసును లేపిన శక్తి మనలో ప్రస్తుతము కార్యమును చేయుచున్నదని మనము గ్రహించడము ప్రారంభము చేసినప్పుడు ఈ నూతన పరచు ప్రక్రియ ప్రారంభమగును- మన హృదయములను మార్చుట, మన ఆత్మలను బలపరచుట, మరియు జీవితము పట్ల మన ఆలోచనను తిరిగి-నిర్వచించుట.

ప్రతి కష్టము తాత్కాలికమని, ప్రతి విఫలత అభివృద్ధి చెందుటకు ఒక అవకాశమని, ప్రతి కన్నీరు నిత్యజీవమునకు నడిపించు మెట్టు అని మీరు నిజముగా విశ్వసించినట్లయితే సవాళ్లను మీరు ఎంత వ్యత్యాసముగా ఎదుర్కొందురో ఊహించుము. ఇది పునరుత్థాన నిరీక్షణ యొక్క శక్తి - క్రీస్తును ఎరుగుట ద్వారా మాత్రమే వచ్చు ధైర్యముతో అది మనలను నింపుతుంది.


**అత్యవసరముగా కావలసినది**

సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు

ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు కావాలి

ప్రతిధ్వనించు పిలుపు సంస్థ

విజయనగరమ్, మేడవాక్కమ్, చెన్నై-100.

మేము చక్కని అర్హతకలిగిన, అనుభవము కలిగిన, కష్టపడి పనిచేసే మరియు మిషన్‌మీద మనస్సు ఉండే క్రైస్తవుల కొరకు ఎదురు-చూచుచున్నాము. బయోడేటాతో ధరఖాస్తు క్రింది చిరునామాకు చేయుము

E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858


## పునరుత్థాన నిరీక్షణను హత్తుకొనుటకు అభ్యాససంబంధమైన మెట్లు!

మనము ఈస్టర్ మరియు నూతన జీవితము యొక్క వాగ్దానమును ఉత్సవముగా జరుపుకొనుచుండగా, మీ అనుదిన నడకలో పునరుత్థాన నిరీక్షణను నేర్చుకొనుటకు ఇక్కడ కొన్ని మార్గములు.

### 1. లేఖనములయందు మిమ్మును మీరు సమృద్ధిగా నింపుకొనుము!

దేవుని మాటను చదవడానికి మరియు ధ్యానించడానికి ప్రతిరోజు కొంత సమయమును ప్రత్యేక పరచుకొనుము. రోమా 6.4, యోహాను 11:25-26, మరియు 1 పేతురు 1:3 అను ఈ వచనములు మీ ఆత్మను ఆయన సన్నిధిలో నిలుపుకొననిమ్ము.

### 2. ప్రార్థన విషయములో మిమ్మును మీరు సమర్పించుకొనుము!

దేవునితో నిజాయితీగా, హృదయపూర్వక సంభాషణ కలిగియుండునట్లుగా సమయమును కల్పించుకొనుము. మీ భారములు ఆయన యెదుట ఉంచుము, మీరు ఎప్పటికిని ఒంటరివారు కాదు అని ఆయన స్వరము మీకు తిరిగి నిశ్చయతను కలుగజేయునట్లు ఆయన స్వరమును వినుము.

### 3. విశ్వాసుల సమాజములో ప్రవేశించుము!

మీలాంటి విశ్వాసమును మరియు నిరీక్షణను పంచుకొను వారితో ఉండుము. సహవాసములో, మీ ఆత్మ బలపరచబడుతుంది, మరియు మీ జీవితములో మార్పును తీసుకొనివచ్చే దేవుని శక్తిని గురించిన సాక్ష్యములను మీరు ఒకరితో ఒకరు మార్చుకోవడము ద్వారా మీ విశ్వాసము లోతుగా అభివృద్ధి చెందుతుంది.

తరువాయి భాగము 9వ పేజిలో

## అత్యవసర గమనిక!




భవిష్యత్తులో పోస్టు ద్వారా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను పంపించుటలో కొంత నివారించలేని కష్టము ఉండవచ్చును. కాబట్టి, మీరు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుటకు నిజముగా ఆసక్తి కలిగియున్నట్లయితే, దయచేసి మీ పేర్లు, చిరునామాలు, ఈ- మెయిల్ చిరునామాలు మరియు వాట్సాప్ నంబర్లు ఉత్తరముల ద్వారా, ఈ-మెయిల్స్, ఫోన్‌కాల్స్, వాట్సాప్ లేక యస్ యమ్ యస్ వర్తమానములు వెంటనే మాకు పంపించుము.

మీకు నిరంతరము సేవచేయుటకు దయచేసి మాకు సహాయము చేయుము.

మా చిరునామా.

**ECHO OF HIS CALL,**
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai-600 005, India
Cell: (+91) 98412 71858 / 98410 71858
E.mail: sam@echoofhiscall.org

## పన్ను మినహాయింపు

**పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.**

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

**దేవుడు అరణ్యమును నీటిమడుగుగాను ఎండిన నేలను నీటి ఊటల చోటుగాను మార్చును. - కీర్తన 107 : 35**

1989వ సంవత్సరములో, మేము ఒక బాడుగ ఇంటిలో నివసించుచు మరియు అక్కడ మా సంఘ కార్యక్రమములను నిర్వహించుచుంటిమి. అదనముగా, మా ప్రార్థన మరియు సలహా చెప్పు కేంద్రమును కూడ సి.యన్.కె రోడ్డులో ఉన్న బాడుగ ఇంటినుండే జరుగుచుండెను. ఏది ఏమైనా, ఇద్దరు భూస్వాములు అనుకోకుండ మేము వారి నివాసస్థలములను వెంటనే ఖాళీ చేయాలని మాకు ఆజ్ఞాపించారు.

ఆ సమయములో, నా భార్య మరియు నేను ప్రభుత్వ ఉద్యోగులము. మా ఉద్యోగము స్థిరముగా ఉన్నప్పటికి, మేము తగినంత ఆర్థిక వనరులను మరియు మానవ సహాయమును కలిగియుండలేదు, ఏలయనగా మా ఆదాయమంత ప్రభువుయొక్క పలు పరిచర్యలకు సమర్పించబడుచు ఉండేది. మా ఇల్లు, సంఘముగా కూడుకొను స్థలము మరియు ప్రతిధ్వనించు పిలుపు కార్యాలయమును మరొక భవనమునకు మార్చుటకు మా యొద్ద ధనము లేకుండెను. అంతేకాకుండ, భూస్వాములతో మా పక్షముగా మాట్లాడుటకు ఎవరు లేకుండిరి. మా ఇద్దరు యౌవన పిల్లలు కూడ ఈ కష్ట సమయములో మాతో కలసి బాధను అనుభవించారు.

ఒకరోజు ఉదయము, సమస్యకు పరిష్కారము కొరకై, మా ఇల్లు, సంఘముగా కూడుకొను స్థలముకొరకు మరియు కార్యాలయము కొరకు చేపాక్ యొక్క వీధులలో దాదాపు 2 గంటలపాటు నూతన స్థలము కొరకు కాలినడకమీద తిరిగాను. ప్రతి అడుగునందు, ఆయన నాకు సహాయము చేయునని నేను దేవుని స్తుతించాను.

మార్గమధ్యలో, నేను ఇంటి బ్రోకర్లను కలిసి మా అత్యవసర అక్కఱను వివరించాము. వారు నిర్మొహమాటముగా క్రింది విధముగా స్పందించారు.

ఈ ప్రదేశములో మీకు ఎవరు బాడుగకు ఇవ్వరు. మీరు గట్టిగా ప్రార్థన చేయుదురు, హల్లెలూయా అని కేకలువేయుదురు మరియు రాత్రి సమయాలలో సంగీత సాధనములతో పాటలు పాడుదురు. మా దేవి మరియు దేవతలు దీనివలన కోపపడుదురు, మరియు వారి శక్తులు బలహీనపరచబడతాయి. తత్ఫలితముగా, మేము బాధను అనుభవించవలసియున్నది.

అధైర్యపడకుండ, నేను నిరంతరముగా నడచుచుంటిని, నేను ఓపిక మరియు నిరీక్షణ కలిగి ఉంటిని. తరువాత, నేను రోమన్ క్యాథలిక్ సహోదరుని కలుసుకొని అతనితో నా దుస్థితిని పంచుకొన్నాను అతడు విని ఈ విధముగా చెప్పాడు.

సహోదరుడా, ఒక పాత ఇల్లు అందుబాటులో ఉన్నది. ఏది ఏమైనా, అక్కడ నివసించడానికి ఎవరు ఇష్టపడటము లేదు ఏలయనగా ఆ ఇల్లు దయ్యములు తిరుగు ఇల్లు అని విశ్వసించారు. ముందు ఆ యింటిలో నివసించిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు మరియు అపవిత్రాత్మలు అక్కడ నివసించుచున్నాయని ప్రజలు భయపడుదురు. అయితే మీరు పరిశుద్ధాత్మతో నింపబడినందున మరియు అటువంటి ఆత్మలను పారద్రోలు శక్తిని కలిగియున్నందున, మీరు ఆ యింటిని చాలా తక్కువ ధరలో తీసుకొనవచ్చును.

అతని మాటలు సంతోషమును మరియు నిరీక్షణను నాకు తీసుకొనివచ్చాయి. ఏదిఏమైనా, ఒక పెద్ద సమస్య ఉన్నది- ఆ బాడుగ ఇంటికి అడ్వాన్స్‌గా ఇవ్వడానికి నా దగ్గర 50 రూపాయలు కూడ లేకుండెను.

నేను ఇంటికి తిరిగివచ్చి, మోకరించి ఆసక్తితో మా పరలోకపు తండ్రికి ప్రార్థించెను. దేవుడు నమ్మశక్యముకాకుండ గొప్ప కార్యమును చేశాడు.

మరుసటి దినమున, అనుదిన వార్తా పత్రికలో ఒక ప్రకటనను చూశాను, అది ఏమనగా,

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్, ప్రభుత్వ సహకారముతో ఒక స్కీమును పరిచయము చేసినది అదేమనగా శాశ్వత ప్రభుత్వ అధికారులు వారి స్వంత గృహములను కొనుక్కొనుటకు అడ్వాన్స్ జీతాలను ఇచ్చుట. మొదట వచ్చినవారికి ఆ విధముగా సహాయము అనుగ్రహించబడుతుంది.

ఆలస్యము చేయకుండ, నేను నా కార్యాలయమునకు వెళ్లి వెంటనే దరఖాస్తు చేసుకొన్నాను. సహజముగా, ఈ విధముగా అడ్వాన్స్‌ను అనుమతించడము అనేది 5 సంవత్సరముల కాలమును తీసుకొంటుంది. ఏది ఏమైనా, దేవుని కృపచేత, అతి కొద్ది కాలములోనే నాకు అవసరమైన ధనమును నేను పొందుకున్నాను. నేను ఆశ్చర్యపోయే విధముగా నేనను తీసుకొన్న వెంటనే ఆ స్కీమును ఆపివేశారు.

ఆ ధనముతో, మేము పాత గృహముతో కలసి కొంత ప్రదేశమును కొనుకున్నాము. అది మా నూతన నివాసము అయినది. మేము మా ఇంటిని, సంఘ స్థలమును మరియు కార్యాలయమును ఆ భవనములోనికి మార్చాము. మా భయములకు వ్యతిరేకముగా, అక్కడ ఎటువంటి అపవిత్ర ఆత్మలు ఉన్నట్లుగా సూచనలను మేము ఎదుర్కొనలేదు. దేవుడు ఆశ్చర్యకరమైన మార్గములో మాకు సమస్తమును దయచేశాడు- మేము క్రింది అంతస్థులో సంఘముగా కూడుకొనేవారము, మొదటి అంతస్థులో మా నివాసము, మరియు మా కార్యాలయము రెండవ అంతస్థులో ఉండేది.

కొన్ని సంవత్సరాల క్రితము, దేవుడు పాత భవనమును పడగొట్టి, నూతన భవనమును కట్టుటకు మమ్ములను బలపరచాడు. నేడు, మా ముద్రణాయంత్రము, సంఘము, కార్యాలయము, మరియు నివాసము అను మొదలగునవన్నియు ఈ నూతన భవనములోనే ఉన్నాయి.

1994వ సంవత్సరములో నేను ప్రభుత్వ ఉద్యోగమునుండి పదవివిరమణ పొందినప్పుడు, ఎటువంటి అప్పు లేకుండ పూర్తి మొత్తమును తిరిగి చెల్లించుటకు దేవుడు నాకు సహాయము చేశాడు. ప్రస్తుతము, నేను ప్రభువును సంతోషముగా సేవించుచున్నాను.

యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలుసుకొనుము! కీర్తనలు 34 : 8.

************

7వ పేజీ తరువాయి భాగము...

## 4. మీ విశ్వాసమును అనుసరించి నడచుకొనుము!

పునరుత్థాన నిరీక్షణ మీ అనుదిన చర్యలను రూపు దిద్దుటకు అనుమతించుము. క్షమాపణను విస్తరింపజేయడము, అక్కఱలో ఉన్నవారికి దయను చూపడము, లేక అనిశ్చితి సమయములో కూడ విశ్వాసముతో అడుగు ముందుకు వేయుట, మీ జీవితము విమోచించే క్రీస్తు శక్తికి ఒక నిబంధనగా ఉండనిమ్ము.

## ముగింపు ప్రోత్సాహము:

ఈ ఈస్టర్, లోతైన రూపాంతరము మీ జీవితములో తీసుకొనివచ్చునుగాక - బాధనుండి సంతోషమునకు, సందేహమునుండి చెదరని విశ్వాసమునకు, మరియు నిరాశ నుండి ఎప్పటికిని విఫలము కాని నిరీక్షణ. యేసు పునరుత్థానము ఒక చారిత్రాత్మకమైన సంఘటన మాత్రమే కాదు, ఇది మన విశ్వాసము యొక్క పునాదియై ఉన్నది, రాత్రి ఎంత చీకటిగా ఉన్నప్పటికి, ఆయన వెలుగు యొక్క ఉదయము నిరంతరము ప్రకాశించును అనే ప్రకటన.

ఈ ఆలోచన సమయాన్ని వదిలి వెళ్లేటప్పుడు, మీ ప్రయాణములోని ప్రతి అడుగునందు యేసు మీ ప్రక్కన నడుస్తాడు అనే నిశ్చయతను మీరు మీతో పాటు తీసుకొనివెళ్లండి. మీ భారములనుండి విడుదల పొందుటకు మరియు ఆయన ప్రేమ మరియు విజయము చేత నూతనపరచబడిన జీవితమును హత్తుకొనుటకు ఆయన మిమ్ములను ఆహ్వానించుచున్నాడు. ఆయన మాటలో ఉన్న శక్తికి మీ హృదయమును తెరచియుంచుము, ప్రతి దినమును ధైర్యముతో ఎదుర్కొనుటకు మీరు బలము పొందుదురు గాక, మీరు ఆయన ద్వారా విజేత కంటే ఎక్కువైన వారు అని తెలుసుకొనుము. 2వ కొరింథీ... 5:17 లోని మాటలు మీలో ప్రతిధ్వనించనిమ్ము.

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను!

ఈస్టర్ అనుగ్రహించు ఈ నూతన జీవమును మీరు కౌగలించుకొనుము. పునరుత్థాన నిరీక్షణ మీ ఆలోచనలను, ప్రకాశింపనియ్యుము, మీ చర్యలను ప్రేరేపించనిమ్ము, మరియు క్రీస్తు మాత్రమే అనుగ్రహించు కదలని సంతోషముతో మీ దినములు నిండనిమ్ము.

మీరు జీవితము యొక్క ఏ కాలములో ఉన్నప్పటికి, యేసు సమీపముగా ఉన్నాడని తెలుసుకొనుము. మీ హృదయము తెరువుము, ఆయన వాగ్దానములయందు విశ్వాసముంచుము, మరియు ఆయనకు నీకొరకు సిద్ధపరచిన నూతన జీవితములోనికి ధైర్యముగా ముందుకు అడుగు పెట్టుము. ఈ నిరీక్షణ వర్తమానము పునరుత్థానపు శక్తి యందు వేరుపారనిమ్ము, మీ చీకటి క్షణములలో అది వెలుగు కిరణముగా ఉండనిమ్ము.

ఆమేన్!

**********

# నివాళి



Pr. Alex Samson Sam

నా ప్రియమైన ప్రాణస్నేహితుడు, పాస్టర్ శ్యామ్ సెల్వ రాజ్ గారి యొక్క ఏకైక కుమారుడు, పాస్టర్ అలెక్స్ శ్యాంసన్ శ్యామ్ 2025, ఫిబ్రవరి 13వ తేదిన దేవుని రాజ్యములోనికి ప్రవేశించాడు. అతడు మనతో ఎంతమాత్రము లేకపోయినప్పటికి, అతని వారసత్వము మన హృదయములలో ఎప్పటికిని నిలిచియున్నది.

మేము మా హృదయపూర్వకమైన బాధను సహోదరుడు శ్యామ్ సెల్వరాజ్‌నకు, ఆయన కుటుంబమునకు మరియు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల సిబ్బంది అంతటికి తెలియజేయుచున్నాను.

పాస్టర్ అలెక్స్ శ్యాంసన్ దయగలవాడు, గౌరవనీయుడు, మరియు నిలకడగల మనిషి. అతని యొక్క వెచ్చని మరియు స్థిరమైన విశ్వాసము లెక్కించలేనంతగా యౌవనస్థులను ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు మరియు జాషువా వారియర్స్ ఇంటర్నేషనల్‌కు ఆకర్షించాయి. అంతేకాకుండ జాషువా వారియర్స్ ఇంటర్నేషనల్ అతని యొక్క ప్రభావమునకు నిబంధనగా నిలిచినది.

దైవిక పిలుపును హృదయపూర్వకముగా హత్తుకొని, అతడు తన 41 సంవత్సరాల జీవిత చరిత్రలో 30 సంవత్సరాల జీవితము పాస్టర్‌గా ప్రభువును సేవించాడు, ఎప్పటికిని లోక సౌకర్యములను వెదకలేదు. త్యాగపూరితమైన హృదయముతో తన పరిచర్యను కొనసాగించాడు, ఎటువంటి ఫిర్యాదు చేయకుండ శారీరక శ్రమను అనుభవించాడు.

అతడు జీవము మరియు మరణముయొక్క లోతైన సత్యమును పూర్తిగా గ్రహించాడు.

మరణమును గ్రహించువాడు విజేత అవుతాడు.

నిజమైన విజేత భయమును ఎరుగడు.

విశ్వాసమందు నడుచువాని జీవితములో, మరణము ఎంతమాత్రము అధికారమును కలిగియుండలేదు.

జీవితముయొక్క ఫలములను అనుభవించడానికి అనేకులు జన్మించియుండగా, పాస్టర్ అలెక్స్ దైవమార్గమును మరియు తనను తాను ఉపేక్షించుటను ఎన్నుకొన్నాడు. అతని కదలని విశ్వాసముచేత, దేవుడు అతనిని సమృద్ధిగా ఆశీర్వదించాడు మరియు తన ప్రక్కన అతనికి స్థలమును అనుగ్రహించాడు- భూమిమీద మరియు పరలోకములో దైవిక న్యాయమునకు ఒక నిబంధన.

బాధతో అతని జ్ఞాపకమును గౌరవపరచకుండ స్థిరమైన హృదయముతో గౌరవపరచుదాము. అతనికి మనము అర్పించు గొప్ప నివాళి ఏమనగా ప్రతిధ్వనించు పిలుపు మిషన్‌ను కదలని సమర్పణతో ముందుకు కొనసాగిద్దాము అతని ఆత్మ మనతో నిలిచియున్నదని ఎరిగి ముందుకు కొనసాగుదము.



P. Sivaprakasam



C. Muthu

హృదయపూర్వక ప్రార్థనలతో,

పి. శివప్రకాశమ్ మరియు

సి. ముత్తు మరియు కుటుంబము

(పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క అతి సమీప స్నేహితుడు).

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

***2. Bank : ICICI Bank***

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

***3. Bank : State Bank of India***

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 7th APRIL , 2025

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**